తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
మంగళవారం
10 ఫిబ్రవరి 2026
పేజీలు : 12



# ముగిసిన ప్రచారం

తెరలేచిన ప్రలోభాల పర్వం

చివరిరోజు డబ్బు, మద్యం పంపిణీకి సన్నాహాలు

పోటాపోటీగా పార్టీల తాయిలాలు

వ్యతిరేక ఓట్ల కొనుగోలుకు పార్టీల కసరత్తు

వచ్చినోళ్లకు పచ్చ నోట్ల పంపిణీకి సిద్ధం

జిల్లాలో ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికలు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) జిల్లా వ్యాప్తంగా సోమవారం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలు సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ - జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. జిల్లావ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.




**పోటాపోటీగా పార్టీల తాయిలాలు**

మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ ఘట్టాన్ని రసవత్తరంగా తెరకెక్కించేందుకు నాయకులు అనుయాయులకు, కార్యకర్తలకు పూటుగా తాగించారు. తిన్నోళ్లకు బిర్యానీ.. వచ్చినోళ్లకు 'పచ్చ'ల హారం వేనున్నారు. ముఖ్యంగా జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, అందోల్-జోగిపేట్, ఇస్నాపూర్, జిన్నారం తదితర మున్సిపాలిటీలలో పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. అన్ని పార్టీలు కూలీలతో ప్రచారం చేయిస్తూ రోజు భోజనంతోపాటు రూ. 500 వందల ఇస్తున్నారు. ఆయా వార్డులకు సంబంధం లేని వారితో ప్రచారం చేయించడంతో ఆయా వార్డుల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**డబ్బు, మద్యం పంపిణీకి సన్నాహాలు**

గతంలో ఉదయం పోలింగ్ అంటే ఆ ముందు రోజు రాత్రి ఓటరును మభ్యపెట్టే ప్రయత్నం చేసేవారు. తాగుడు అలవాటు ఉన్న కొందరికి ఏదో మందును తాగించి మత్తులో ముంచేవారు. ప్రస్తుతం ప్రతి ఇంటినీ ఇదే అంచనాలతో విలువైన మందుసీసాలతో మభ్య పెడుతున్నారు. పిల్లలు తిరుగుతూ తమ వార్డు ఓటర్ అయితే మద్యం బాటిల్ ఇస్తూ డబ్బులు కూడా పంచుతున్నట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా జిల్లాలోని మున్సిపాలిటీలలోని పలు వార్డుల్లో మద్యం ఏరులైపారుతోందని ఆయా వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్యర్థులకు ఈ విషయం తెలిసినా అధికారులకు సమాచారం ఇవ్వడానికి జంకుతున్నారు. మిగతా5లో

# నియమాలు కఠినంగా అమలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనం సాక్షి): మెదక్, తూప్రాన్ , రామాయంపేట, నర్సాపూర్ మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని లిజిల్లా కలెక్టర్ ఱ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మెదక్, తూప్రాన్ , రామాయంపేట, నర్సాపూర్ మున్సిపాలిటీలకు ఈ నెల 11 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న పోలింగ్ కి సంబందించిన ఏర్పాట్లు పూర్తి అయ్యా యని ఈ నేపథ్యంలో 09.02.2026 సాయంత్రం 5.00 గంటల నుండి 11.02.2026 సాయంత్రం 5.00 గంటల వరకు నిశ్శబ్ద కాలం (సైలెంట్ పీరియడ్) అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమాలు--2019ను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**నిశ్శబ్ద కాలం నిబంధనలు**

నిశ్శబ్ద కాలంలో....బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహనాల ద్వారా ప్రచారం, ఇంటింటి ప్రచారం, బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ప్రదర్శించడం సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం, ఓటర్లకు నగదు, మద్యం, బహుమతులు వంటి ప్రలోభాలు పూర్తిగా నిషేధం ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఆయుధాలు నిషేధమని... ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ రోజున ఎవరూ ఆయుధాలతో పోలింగ్ కేంద్రానికి లేదా దాని పరిసర ప్రాంతాలకు రావడానికి అనుమతి లేదని తెలిపారు. మెదక్ వెస్లీ జూనియర్ కళాశాలలో నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి నర్సాపూర్ తూప్రాన్ నోబుల్ ఫార్మా కాలేజ్, లింగారెడ్డిపల్లి , తూప్రాన్ రామయంపేట ఎంపీడీవో కార్యాలయం నుంచే సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని నియమాలను పాటించి సహకరించాలని కోరారు.

# బీజేపీ పాలనకు అవకాశం ఇవ్వండి

**మెదక్ ఎంపీరఘునందన్ రావు**



తూప్రాన్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి): కారు గుర్తు పరిపాలన మంచిగా లేదని చేయి గుర్తుకు వేస్తే చెయ్ గుర్తు పాలనలో నిండా మోసం చేసిందని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్ లు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. స్వచ్ఛమైన పరిపాలన బిజెపి మాత్రమే అందిస్తుందని బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ సమస్యలు పరిష్కరించాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఒకటో వార్డు నుండి ధనలక్ష్మి బద్రి 13వ వార్డు నుండి సాయికిరణ్ 15 వార్డు నుండి నవ్య వేణుగోపాల్ లను బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ సాయిబాబా గౌడ్ వేణుగోపాల్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల హామీలకు మోసపోవద్దు

**మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో రేవంత్ రెడ్డి బుద్ధి చెప్పాలి**

**హామీలు ఎగ్గొట్టిన నువ్వే అసలైన 'నకిలీ' - సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీష్ రావు ఫైర్**

**సంగారెడ్డిలో హరీష్ రావు రోడ్ షో**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 08 జనం సాక్షి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలో మాజీ మంత్రి హరీష్ రావు రోడ్ షో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు సంగారెడ్డి పట్టణం 38 వాళ్లకు సంబంధించిన బిఆర్ఎస్ అభ్యర్థుల తరపున రోడ్ షో పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, నల్సాబ్ గడ్డ, సాయిబాబా కమాన్, రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మిగతా6లో

# ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు తెస్తా

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**మున్సిపల్ చైర్మన్‌గా మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా రేణుక చిరు**



సదాశివపేట ఫిబ్రవరి 9 (జనం సాక్షి) మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఒక్కొక్క వార్డు కు ఎనిమిది కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీలోని 26 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపిస్తే ఒక్కో వార్డుకు రూ.8 కోట్ల చొప్పున నిధులు ప్రభుత్వం నుంచి తీసుకొచ్చే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

సదాశివపేట పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్న జగ్గారెడ్డి, పట్టణంలోని మిగతా5లో

# జగ్గారెడ్డి మాయమాటలకు ప్రజలు మోసపోవద్దు

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
కాంగ్రెస్ పార్టీ అబద్ధాల హామీలను ప్రజలు నమ్మరని జగ్గారెడ్డి మాయమాటలకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు సంగారెడ్డి పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలను మభ్య పెట్టేందుకు జగ్గారెడ్డి ఆడుతున్న అబద్ధపు మాటలను ప్రజలు నమ్మరని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి పాలన రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు ఏమైనాయని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. జగ్గారెడ్డి 2018 సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలు గుర్తు రాలేదా అని ఆయన ప్రశ్నించారు అప్పుడు ఎందుకు ప్రజలకు ప్లాట్లు ఇప్పించలేదని అన్నారు. ప్రజలకు ప్లాట్లు ఇస్తామంటే పూర్తిస్థాయిలో మద్దతిస్తానని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టించే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. సదాశివపేట సంగారెడ్డి రెండు మున్సిపాలిటీలు బి ఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి రాజనర్స , మాజీ సి డి స చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సోమిరెడ్డి, మామిళ్ళ రాజేందర్, శ్రీధర్ రెడ్డి , డాక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.



# అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 09 : కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన కార్నర్ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మాట్లాడిన ఎమ్మెల్యే పల్లా, కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే 3వ వార్డులో బీఆర్ఎస్ మద్దతిచ్చిన సీపీఐ(ఎం) అభ్యర్థి ముస్త్యాల లావణ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెండేళ్ల రేవంత్ సర్కార్లో ప్రజలెవరూ ప్రశాంతంగా లేరని, ప్రస్తుతం రోడ్లు అధ్వానంగా మారడం, కరెంటు కోతలు, చెత్త సమస్యలు పెరగడం అభివృద్ధి కాదని ప్రశ్నించారు. మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరితేనే చేర్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న జాతర

మెదక్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి):
మెదక్ జిల్లా కౌల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో మల్లన్న జాతర బోనాల సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదవ సంఘ అధ్యక్షులు పెద్ది పోచయ్య మరియు మెంబర్లు గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య, గ్రామ పెద్దలు బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు వెంచర్ల శేఖర్ యాదవ్,యాదవ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్లు నెంబర్ మల్లేశం తోషనవిన్ వరిగుంతం నాగరాజు కర్ణ యూత్ సబ్బులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కిష్టాపూర్ గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది అలాగే రేపు బండ్ల ఊరేగింపు అలాగే ఎల్లుండి ఎల్లమ్మ పండుగ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కిష్టాపూర్ చుట్టుపక్కల గ్రామాలైన రాంపూర్, పోతంశెట్టిపల్లి, పేరూరు గ్రామస్తులు పాల్గొన్నారు.






# 15వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొడిప్యాక నా అన్నపూర్ణ నారాయణ గుప్తా.**

తూప్రాన్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి):
వార్డు అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతానని 15వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కొడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ కౌన్సిలర్ నారాయణ గుప్త మాట్లాడుతూ అభిమానం ఉత్సాహంతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు మంత్రుల సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. మెదక్ జిల్ల తూప్రాన్ మున్సిపల్ లోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ కాంగ్రెస్ అభ్యర్థి నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఒక్కరు ఉత్సాహంతో చేతి గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు. వార్డు ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కోడిప్యాక అన్నపూర్ణ నారయణ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ ప్రచారం



సదాశివపేట ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. 8వ వార్డులో సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న ఇంటింటి ప్రచారానికి ప్రజలు జననీరాజనం పలుకుతున్నారు. గడపగడపకు వెళ్లి హామీ పత్రాన్ని అందజేసి ఆశీర్వాదం తీసుకుంటున్నారు. సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ ప్రచారానికి ఆయా కాలనీల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. వార్డు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తానని కాంగ్రెస్ తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేస్తున్నారు. పనిచేసే వారికే పట్టం కట్టాలని, పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రజలు ఆదరించి చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# ఆలోచించి ఓటు వేయండి

19వ వార్డు ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : కల్వకుర్తి మున్సిపాలిటీలో ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని 19 వార్డ్ ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం ప్రచారంలో భాగంగా చివరి రోజు కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ 19వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్ గత 4 రోజులుగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ సోఫి కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంఅస్తవ్యస్తమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనదిశగాఅడుగులు పడుతున్నాయని అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామన్నారు. ఉచిత సన్నబియ్యం పథకంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే మూడేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. అభివృద్ధి కావాలంటే 19 వార్డులో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ సోఫి గెలిపించాలని అన్నారు. సుభాష్ నగర్ కాలనీలో స్థానికుడు ఉత్సాహవంతుడు,యువకుడు మహమ్మద్ సోఫి ను గెలిపించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ గోపిరెడి లక్ష్మి రాంరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రెహానా బేగం ,వెల్దండ గ్రామ ఉప సర్పంచు శ్రీనివాస్ వార్డు సభ్యులు పురుషోత్తమా చారి, వెంకటేష్ , కిష్టల్, రషీద్ ,కొయ్యల పుల్లయ్య, బొక్కల శ్రీనివాస్,మట్ట భరత్ , రేవల్లి రాజు , అలీం , తయూబ్ అలీ, ఖయ్యూం, మాసూమ్, జాకీర్, శ్రీను సెట్ ,జమీల్, మౌలు, రషీద్ , బాబా, ఇర్ఫాన్, గొడుగు చంద్రశేఖర్.శేఖర్. యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలిపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం

**పులిమామిడి మమతకు వార్డు ప్రజల ఆశీర్వాదం**
**మమతను గెలిపించే బాధ్యత మాదే అంటున్న వార్డు ప్రజలు**



సదాశివాపేట, పిబ్రవరి 09( జనం సాక్షి)
ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత - రాజు గెలుపే లక్ష్యంగా చివరి రోజు సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు పులిమామిడి మమతకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. వార్డు ప్రజలు పులిమామిడి మమతను గెలిపించే బాధ్యత మాదేనంటూ హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా వార్డు అభ్యర్థి పులిమామిడి మమత మాట్లాడుతూ... 12వ వార్డుకు పులిమామిడి రాజు చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు లోని సమస్యలు పరిష్కరించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
వార్డు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో 12వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సీపీఐ పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం



- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 09 : సిపిఐ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 11 వ వార్డు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామగల్ల నరేష్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ఎక్కడ సమస్య ఉన్న అక్కడ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిందన్నారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. చేర్యాల పశువుల అంగడి స్థలాన్ని కాపాడుకుని ఉద్యమంలో అనేక కేసులకు అరెస్టులను లెక్కచేయకుండా పోరాడిందన్నారు. నగరం నడిబొడ్డులో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని చికెన్, మటన్, కూరగాయల షాపులను తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులకు అండగా నిలబడి పోరాటం చేసిందని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి విద్యావంతుడిగా ఉద్యమకారుడిగా సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా ముందుకు వస్తున్నాడని ఆశీర్వదించి "కంకి కొడవలి" గుర్తుపై ఓటు వేసిభారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల నాయకులు సుంకోజు రజిత, ముస్త్యాల కనకబాబు, సురేందర్, మల్లేశం, రాములు, తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కోసం రైతుల అవస్థలు

- ఆన్లైన్ సిగ్నల్ కోసం పడరాని పాట్లు
- 5 జి ఫోన్లు ఉంటేనే సిగ్నల్
- ప్రభుత్వం రైతులకు వెంటనే సరిపడా యూరియాను అందించాలి

కోహెడ ఫిబ్రవరి 09 (జనం సాక్షి): రైతులు యూరియా కోసం రైతులు పడరానిపాట్లు పడుతూ, నానా అవస్థలు పడుతున్నారు.రైతుల వద్ద 5 జి ఫోన్లు ఉంటేనే యూరియా బుకింగ్ సాధ్యం అవుతుంది. లేదా అవస్థలు తప్పడం లేదు.ప్రభుత్వం పేద రైతుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. కూటి కోసం కోటి తిప్పలు పడుతూ రైతన్న ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వ్యవసాయం చేస్తే అందుకు ప్రభుత్వాలు సానుకూలంగా లేవు. మంచి దిగుబడి కోసం వరి చేనులో యూరియా వేయడానికి రైతులు నానా అవస్థలుపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆన్లైన్ వ్యవస్థ ను ఎత్తి వేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాత పద్ధతి లోనే రైతులకు యూరియా బస్తాలు ఇవ్వాలని కోరుతున్నారు.గతంలో ఇచ్చిన మాదిరిగానే నేరుగా రైతులకు యూరియా బస్తాలు ఇవ్వాలని కోరుతున్నారు.5 జి ఫోన్లు ఉంటేనే సిగ్నల్ చూపిస్తున్నాయని మామూలు చిన్న ఫోన్లు ఉంటే ఇక అంతే సంగతి. అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా యూరియా పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ ఆన్లైన్ పద్ధతి తీసివేయాలని రైతులు కోరుతున్నారు. ఆరుగాలం కష్టించి పని చేస్తే పంటను చీడ పీడల బారి నుండి కాపాడటానికి, అలాగే ఎక్కువ దిగుబడి వస్తుందని ఆశ తో యూరియా వేసి దిగుబడి వస్తుందనే ఆరాటం తప్ప మా బాధలు ఎవరితో చెప్పుకోవాలని రైతులు అంటున్నారు.

**సరిపోయే యూరియాను అందించాలి**



యూరియా బస్తాల కోసం వస్తే ఆన్లైన్ అవటం లేదు. ఆన్లైన్ లో బుక్ చేస్తేనే యూరియా ను ఓటీపీ ఆధారంగా రైతులకు అందజేయడం చాలా భార కరం ఇప్పటికైనా ప్రభుత్వం ఆన్లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ లోనే రైతుకు సరిపోయే యూరియాను అందించాలి. రైతుల వద్ద ఆన్లైన్ కు ఉపయోగ పడే అంత పెద్ద ఆండ్రాయిడ్ సెల్ఫోన్లు అందుబాటులో ఉండవు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి సాధారణ పద్ధతి ప్రకారమే యూరియాను అందజేయాలి.

- బాలయ్య, రైతు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పెద్దాపురం గ్రామ సర్పంచ్ - కేశమల్ల అనూష

ఉప సర్పంచ్ - చెన్నోజు ప్రసాద్ చారి



వెల్దండ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన దెంది శ్వేత,పసుపుల వెంకటేష్‌లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన దెంది శ్వేత రూ.34,500 వేలు,పసుపుల వెంకటేష్ రూ. 17 వేల చెక్కులను సోమవారం పెద్దాపూర్ సర్పంచ్ అనూష కృష్ణ, గ్రామ ఉప్ప సర్పంచ్ చెనోజు ప్రసాద్ చారిలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్నా వార్డు సభ్యులు పల్లం శ్రీధర్ గౌడ్, కాటిక అంజయ్య, జక్కుల మల్లేష్ యాదవ్,ం లలిత మల్లయ్య, ఖ మమత అనిల్, = తిరుపతి నాయక్,సుధాకర్ రెడ్డి, పసుపుల రాఘవులు, మాదుగుల వెంకటయ్య,నెంట శ్రీను, కాటిక రాములు, ం కృష్ణయ్య,గంగాపురం శ్రీశైలం, కనుక శివ ధనుష్, సుధాకర్, వీ వెంకటేష్, బండి కృష్ణయ్య, తోట శ్రీను, రాములు, గంగాపురం నాగరాజు, ఎ, విజయ్, రత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం

వెల్దుర్తి జనవరి 9 జనం సాక్షి

నర్సాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కవచం కైవసం చేసుకోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం నరసాపూర్ పట్టణంలోని 9, 10 వార్డుల ఆయన వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లకు 6 గ్యారంటీల పథకాల గురించి వివరిస్తూ ఈ ప్రచారాన్ని కొనసాగించారు. ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఓటర్లు బ్రహ్మరతాన్ని పడుతున్నారు. ముఖ్యంగా సన్న బియ్యం మహాలక్ష్మి పథకం రైతు రుణమాఫీ లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :మండల పరిధిలో కోట్ర గ్రామానికి చెందిన కొప్పు బాలమైసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కోట్ర సర్పంచ్ శారద చెన్నయ్య గారు ఆ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చు తక్షణం రూ. 5000 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. వారి వెంట సీనియర్ నాయకుడు జెనగల మల్లయ్య.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసంతపు రాజు యాదవ్. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించండి... వాడు అభివృద్ధికి పాటుపడతా

- 12వ బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస





సదాశివపేట ఫిబ్రవరి 9(జనం సాక్షి)
సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చీల మానస ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం వార్డు లోని నిత్యం వార్డులోని ఓటర్ల ఇండ్లకు వెళ్లి ఓటు ప్రాధాన్యత వివరిస్తూ తనకు ఓటు వేసి గెలిపిస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఇప్పటివరకు విద్యారంగంలో ఉన్న తాను ఇక సామాజిక, సేవరంగంలోనూ ముందుంటానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం, నిస్సహాయులకు, నిరాశయులకు అండగా నిలవడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. వార్డులు అన్ని వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేసి స్వచ్ఛ వాడుగా గుర్తింపు తెస్తానని హామీ ఇచ్చారు.

# గెలిపించండి... వార్డు అభివృద్ధికి పాటుపడతా

19వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బరాడి రేణుక శివ

సదాశివపేట ఫిబ్రవరి 9(జనం సాక్షి)
సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బారడి రేణుక శివ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం వార్డు లోని ఓటర్ల ఇండ్లకు వెళ్లి ఓటు ప్రాధాన్యత వివరిస్తూ తనకు ఓటు వేసి గెలిపిస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఇప్పటివరకు విద్యారంగంలో ఉన్న తాను ఇక సామాజిక, సేవ రంగంలోనూ ముందుంటానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం, నిస్సహాయులకు, నిరాశయులకు అండగా నిలవడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. వార్డులు అన్ని వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేసి స్వచ్ఛ వాడుగా గుర్తింపు తెస్తానని హామీ ఇచ్చారు.





## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా...

**- ప్రచారంలో ముందంజలో బిఆర్ఎస్ అభ్యర్థి.. సాతాని శ్రీశైలం**

సదాశివపేట ఫిబ్రవరి 9(జనం సాక్షి)
వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం పేర్కొన్నారు. పట్టణంలోని 10వ వార్డులో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆధారనే తనను విజయం వైపు నడిపిస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలతో కలిసి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం అందరిని ఆకట్టుకుందన్నారు. తనను గెలిపించి కౌన్సిల్ కు పంపితే అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు. తను గత 15 ఏళ్ల గా రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవలో ఉన్నానని, మరోసారి అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ని గెలిపించండి

**9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీధర్ గుప్తా**



జనం సాక్షి ఫిబ్రవరి 9 నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్త కు 9వ వార్డులో ఓటర్లు శ్రీధర్ గుప్తా వైపు పట్టం కడుతున్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చైతన్యపురి కాలనీ నుంచి పెద్దమ్మ తల్లి కాలనీ వరకు ప్రజలు భారీ ర్యాలీగా ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ 9వ వార్డులో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వార్డులో కొంత భాగం వర్షం పడితే ఇంట్లో తేలు, పాములు వచ్చే అవకాశం ఉందని కాబట్టి నన్ను గెలిపిస్తే 9వ వార్డు ని అభివృద్ధి చేసి ఎటువంటి సమస్య లేకుండా చూసుకుంటానని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించగలరని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సీతారాం తండా ఉపసర్పంచ్ రవి నాయక్, మాధవరెడ్డీ మాజీ జెడ్పిటిసి కమలా పుల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్

**కలుషితమవుతున్న తాగునీరు**



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 9 జనం సాక్షి.
మండల పరిధిలోని వెంకటపురం గ్రామం వద్ద జానంపేట గ్రామ రోడ్డుపై మిషన్ భగీరథ పైప్‌లైన్ రెండు చోట్ల లీక్ కావడంతో విలువైన తాగునీరు వృథాగా పాడవుతోంది. గత నెల రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లీక్ అయిన పైప్‌లైన్ నుంచి నిరంతరం నీరు రోడ్డుపై ప్రవహించడంతో రహదారి పూర్తిగా తడిసి బురద మయంగా మారింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో మురుగు నీరు కలిసే ప్రమాదం ఉండటంతో తాగునీరు కలుషితమవుతుందన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీక్ అయిన పైప్‌లైన్ ను వెంటనే మరమ్మతులు చేయాలని, వృథా అవుతున్న నీటిని నిలిపివేసి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# రేపటి కోసం ఫైనాన్షియల్ ప్లానింగ్ అవసరం

**వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ వీర బ్రహ్మ రావు అరికెపుడి**

**విద్యార్థులు చిన్నతనం నుంచే ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి**

**కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రాములు**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనంసాక్షి):
నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో సోమవారం ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ అంశంపై జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రాములు అధ్యక్షతన, మ్యాథమెటిక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్ విభాగాలు మరియు ఐక్యూఏసీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా వీర బ్రహ్మ రావు అరికెపుడి (సీనియర్ కన్సల్టెంట్ --ఎంఎంఎఫ్ఐ,గోహ, ఫార్మర్ జనరల్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) హాజరై, విద్యార్థులకు డబ్బు సంపాదించడం, పొదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం, ఖర్చులను నియంత్రించడం వంటి ఆర్థిక అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు. మొత్తం 297 మంది ఈ జాతీయస్థాయి వర్క్‌షాప్‌కు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రాములు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సుష్మ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, శివ, డా. రాధాకుమారి, స్వప్న, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రకాష్, రాములు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చెత్త సమస్యను పరిష్కరించండి



అమీన్పూర్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
అమీన్పూర్ పట్టణంలో ఉన్న చెత్త డంపు యార్డ్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్త డంపు యాడ్ సమస్యను పరిష్కరించాలని పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చెత్త డంపు యార్డ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త డంపు యాడ్ లో నిత్యం చెత్తను తగలబెట్టడం వలన దట్టమైన పొగలు వస్తున్నాయన్నారు. దాంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వృద్ధులు చిన్నపిల్లలు శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు కమిషనర్ స్పందిస్తూ త్వరలోనే చెత్త డంప్ యార్డ్ లో చెత్తను తగలబెట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ కమిషనర్ను కలిసిన వారిలో పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు నాగిరెడ్డి, రాంబాబు స్థానిక కాలనీవాసులు ఉన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్‌లో మెగా వైద్య శిబిరం




వెల్దుర్తి ఫిబ్రవరి 9 జనం సాక్షి
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు సుమారు 400 మంది విద్యార్థులకు సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపాడు. సంగీత మెడికల్ అధికారి వీర్ కుమార్ తూప్రాన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు దృష్టి లోపాలున్న వారిగా గుర్తించి వీరికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ప్రతిరోజు స్నానం చేయడం భోజనం చేసే ముందు చేతులు శు భ్రంగా కడుకోవాలని మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నరసింహారెడ్డి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## మహిళ సమైక్య భవనం మంజూరు..

**- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

నారాయణఖేడ్: ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
గ్రామాలలో మహిళ సమైక్య భవనాలు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఖేడ్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గ్రామాల్లో మహిళ సమైక్య భవనం కు రూ.10 లక్షల రూపాయలతో భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప గత ఐదు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలోని పి హెచ్ సి ఆసుపత్రిని సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు నిర్లక్ష్యం చేయవద్దు వచ్చినవారికి డాక్టర్ అంటే దైవంతో సమానమని, వచ్చిన ప్రతి వారికి వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళ సాధికారత స్వయం ఉపాధి సంక్షేమ కార్యక్రమాలకు ఈ భవనం సహకరిస్తుందని స్థానిక మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్కా రెడ్డి ప్రతాప్ రెడ్డి , డాక్టర్ విట్టల్ మాజీ ఎంపిటిసిలు , దామదర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



# ఈ-వ్యర్థాల నియంత్రణలో యువత పాత్ర కీలకం

**టాస్క్ రిసోర్స్ పర్సన్ ఎస్. హేమంత్**



సంగారెడ్డి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ), సంగారెడ్డి లో తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాలు మరియు జ్ఞాన కేంద్రం (టాస్క్) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ--వ్యర్థాలఈ (-వేస్ట్) నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా టాస్క్ రిసోర్స్ పర్సన్ ఎస్. హేమంత్ మాట్లాడుతూ... వినియోగంలోకి వచ్చిన మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల తీవ్ర ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ--వ్యర్థాలలోని విషపదార్థాలు నేల, నీరు, గాలిని కాలుష్యం చేసి మానవ ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఈ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైకిల్ చేయడం ఎంతో అవసరమని ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి ఈ-వ్యర్థాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి, బాధ్యతాయుత వినియోగ దారులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రవీణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ అవసరమని అన్నారు. ఈ-వ్యర్థాల నియంత్రణలో యువత చైతన్యవంతమైన పాత్ర పోషిస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొం దిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొంది ంచడంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నందుకు కన్వీనర్ డా. సుచిత్రా సింగ్, మెంటర్ ఎన్.వి. రమణ, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. కరుణలను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచారం

'అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు' అన్న చందంగా తమ ఓటర్లు తమను తిట్టిపోస్తారని ఇలా చేస్తే ఉనికికే ప్రమా దమని భయపడుతున్నారు. ఎవరి ఇళ్లలో మందు నిల్వలు ఉన్నాయో ఆబ్కారీశాఖకు బాగా తెలుసని తాము సమాచారం ఇస్తే అది ప్రత్యర్థికి చేరవేసే అవకాశం ఉందని అందువల్ల వాళ్లని పంచనీయండి అని సరి పెట్టు కుంటున్నారు. ఎన్నికల కోసం ప్రత్యేక నిఘా విభాగం రోడ్డుషో ప్రదర్శ నలు చేస్తున్నదే తప్పా వీటిని పట్టుకోకపో వడాన్ని విద్యాధికులు తప్పుపడుతున్నారు. పలు రకాల మద్యం బ్రాండ్లను ఇప్పటికే తమ కనుసన్నల్లో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక్కో వార్డులో రూ.లక్ష నుంచి రూ. రెండు లక్షల విలువైన మందు పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**వ్యతిరేక ఓట్ల కొనుగోలుకు యత్నాలు**

పోటీలో ఉన్న అభ్యర్థులు వ్యతిరేక ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వార్డుల్లో పార్టీల వారీగా పోటీ చేస్తున్న అభ్య ర్థులకు సొంత పార్టీ నుంచే కొంత మంది వ్యతిరేకతతో ఉన్నారు. ఇలాంటి వారిని స్థాయి ప్రకారం పంపకం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్ల స్థాయిని బట్టి కానుకలు పంపిణీ చేయడానికి నిర్ణయించారు. ఇప్పటికే ఓటర్లతో జరిపిన చర్చల మేరకు ఫలాన రోజు ఫలాన వ్యక్తి మీరు కోరినవి అందించేందుకు వస్తారని హామీ ఇచ్చి వస్తున్నారు. ఆకట్టుకునేందుకు విలువైన కానుకలు పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. అంతేకాకుండా మద్యం, డబ్బును అందజేసే యోచనలో ఉన్నారు. ఈమే రకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

**ఎంపిక చేసిన ఓటర్లనే కలుస్తున్న అభ్యర్థులు**



జిల్లాలో 12 మున్సిపాలిటీ పరిధిలోని అభ్యర్థులు ఎన్నికల ప్రచా రాన్ని పెద్దగా నిర్వహించడం లేదు. గుట్టుగా ఓటర్ల ఇళ్లకే నేరుగా వెళుతున్నారు. వారితోనే మంతనాలు జరుపుతున్నారు. ఓటుకు ఇంత చెల్లిస్తామని మాట్లా డుతున్నారు. మిగిలిన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరైనా వచ్చి తాయిళాలు ఇస్తానంటే తీసుకోండని కాని తనకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇందు కోసం మధ్యవర్తులను రంగంలోకి దింపి బేరసారాలు నడిపిస్తున్నారు. ఒక్కో ఓటుకు ఇంతా అంటూ ధరను నిర్ణయిస్తున్నారు. ఓటర్లు అంగీకరిస్తే వారి ఇళ్లకు వెళుతున్నారు. గతంలో మీ విషయంలో వ్యవహరించిన తీరుకు క్షమించండి. ఇక మీదట పొర పాటు జరగదని విన్నవిస్తున్నారు. ఓటర్లు సదరు అభ్యర్థికి అనుకూలంగా ఉన్నారనిపిస్తే వారు అడిగిన తాయిళాలను ముట్టజెప్పి సంతో షంగా వెనక్కి వస్తున్నారు. మీకు అండగా ఉండేది మేమే కాబట్టి ఓటును ఆలోచించి వేయాలని చెప్పి వస్తున్నారు.

# ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు తెస్తా

ఊబ చెరువును సుందరీకరణ చేయడం, పాత ప్రభుత్వాసుపత్రి స్థలంలోనే నూతన ప్రభుత్వాసుపత్రి నిర్మించడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. అదేవిధంగా మంజీరా నీటిని రెండేళ్లలోపు సదాశివపేట పట్టణానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేసిన జగ్గారెడ్డి, సదాశివపేట అభివృద్ధికి ఆయన చేసింది ఏమీ లేదని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు అనుచరుడిగా మాత్రమే పేరున్నారని, కానీ పట్టణానికి మాత్రం ఎలాంటి అభివృద్ధి తీసుకురాలేదని వ్యాఖ్యానించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు నిజంగా అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని కోరారు. ఈ సభలో సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా రేణుక చిరు పేర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తాటికుంటలో శివపార్వతుల కళ్యాణం

మల్దకల్ ఫిబ్రవరి 9(జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో సోమవారంశివ స్వాములు ఏర్పాటు చేసిన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ పట్టాభి సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో కళ్యాణోత్సవానికి గ్రామస్తులు, మహిళలు, శివ భక్తులు,శివస్వాములు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల కళ్యాణం వద్ద మాజీ ఎంపీపీ తాటికుంట మధుసూదన్ రెడ్డి దంపతులు కూర్చొని కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పెద్దపల్లి సీతారామిరెడ్డి,చంద్రశేఖర రావు,చంద్రశేఖర్ రెడ్డి,జెసిబి భాస్కర్,వీరారెడ్డి గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి.

## "పంచతంత్రలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్"



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 09 : పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో సోమవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ (లర్నింగ్ ఇస్ ఫన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ అందరిని ఆకట్టుకున్నాయి చదువుతో పాటు సంబంధించిన వర్కింగ్ మోడల్స్ ప్రాజెక్ట్అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సుమారుగా 150 పేరెంట్స్ హాజరయ్యారు. ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ.. విద్యార్థులు చేసిన ప్రాజెక్టు చక్కగా తల్లిదండ్రులకు వివరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కేవలం బట్టీ చదువులే కాకుండా ప్రాజెక్టు విధానంలో వివరణ బాగుందని తల్లిదండ్రులు కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఉపాధ్యాయుల యొక్క ప్రోత్సాహం చాలా బాగుందని అన్నారు.

## ప్రెస్ క్లబ్‌ల స్థల పంచాయతీ పరిష్కరించాలి

**- తాసిల్దార్ రాజుకు వినతిపత్రం**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 9 జనం సాక్షి.

మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్‌లకు కేటాయించిన స్థలానికి సంబంధించి నెలకొన్న పంచాయతీని వెంటనే పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టులు తాసిల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ, గత 2023లో అప్పటి సర్పంచ్ విణిలా రాణి ప్రెస్ క్లబ్ కేటాయించిన స్థల విషయంలో స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టుల కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని గుర్తించి, వివాదాలను తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రెస్ క్లబ్ అనేది జర్నలిస్టుల వృత్తి పరమైన అవసరాలతో పాటు ప్రజా సమస్యలపై చర్చలకు కేంద్రంగా ఉంటుందని, అలాంటి సంస్థకు స్థలం విషయంలో అనవసరమైన జాప్యం జరగడం సరికాదని వారు పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ రికార్డులు పరిశీలించి త్వరితగతినపరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మండలవిలేకరుల , నీరుగంటి వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్, కిట్టు స్వామి,శివ సాగర్ ,నరేష్ గౌడ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు



వెల్దుర్తి ఫిబ్రవరి 9 జనం సాక్షి : మండల పరిధి చేరిలా గ్రామంలో గొల్లకులస్తుల ఆధ్వర్యంలో సోమవారం మల్లన్నకు అంగరంగ వైభవంగా అగ్నిగుండాలు బోనాలు ఒగ్గు కళాకారులు డోలు వాయిద్యాల శివసత్తుల విన్యాసాల తో ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్లన్న కళ్యాణం నిర్వహించారు. మహిళలు మల్లన్నకు ఒడిబియ్యాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఒగ్గు కళాకారులు మల్లన్న కథ చెప్పి అందరిని ఆకట్టుకున్నారు. మల్లన్న బోనాలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచి బంజే లావణ్య రవి ఉపసర్పంచి బత్తుల నవీన్ కు కురుమ కులస్తులు శాలువలతో సన్మానించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మల్లన్నకు మొక్కులు సమర్పించారు ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



మల్దకల్ ఫిబ్రవరి 9 (జనంసాక్షి): కేటీ దొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ మల్లాపురంపాఠశాల సందర్శనలో భాగంగా సోమవారం చింతలకుంట పాఠశాలలను ఎంఈఓ విజయభాస్కర్ సందర్శించారు. ఇందులో భాగంగా తరగతిగది బోధన పరిశీలన విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. విద్యార్థులు యూనిఫాం తప్పకుండా ధరించాలి,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఎఫ్ఎల్ ఎస్ అంత్య పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎఫ్ ఆర్ ఎస్ క్రమం తప్పకుండా నమోదు చేయాలని, మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ప్రకారం శుభ్రంగా అందించాలని, విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని ప్రతి రోజు బోధనా ప్రణాళిక ఆధారంగా విద్యాబోధన జరగాలని, డైరీ క్రమం తప్పకుండా రాయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుందుభి వాగుకు కంచే ఏర్పాటు చేసి రైతుల పొలాలు కాపాడండి

రాజాపూర్, ఫిబ్రవరి 9(జనంసాక్షి) : మండల పరిధిలోని దుందుభి వాగులో సోమవారం రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేసి, మూడు ట్రాక్టర్లు, రెండు ఇంజన్ల ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ రాధాకృష్ణ తెలిపారు. రైతులు మాత్రం దుందుభి వాగుకు కంచే ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. హద్దులు ఏర్పాటు చేస్తే, పట్టాదారులు అయిన రైతులు కంచే ఏర్పాటు చేసుకుంటామని అంటున్నారు. తిరుమలాపూర్ లోని ఒక అక్రమ ఇసుక తయారు చేసే వ్యక్తి తన పట్ట భూమి అని దుందుభి వాగు నే తన ఆధీనంలో పెట్టుకొని రెవెన్యూ అధికారులను సైతం తన భూమిలోకి రాకుండా గేటుకు తాళం వేసుకొని, అక్రమ ఇసుక తయారు చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

**విధుల్లో 11 వందల మంది పోలీసులు**

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**అదనపు ఎస్పీ రఘునందన్ రావ్**

సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09( జనం సాక్షి) మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులతో పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ అధికారులు,



ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు, సివిల్, ఆర్మ్‌డ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# దశాబ్దాల కల రోడ్ల విస్తరణ పూర్తి చేసిన ఘనత మాది



**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**అభివృద్ధి శ్వాసగా ఎంచుకున్న నాయకుడు నిరంజన్ రెడ్డి**

**మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్**

**కదం తొక్కిన బి.ఆర్.ఎస్ శ్రేణులు విజయవంతమైన కార్నర్ మీటింగ్**

**కార్యకర్తలలో జోష్ పెంచిన నిరంజనుడి ప్రసంగం**

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 9 జనంసాక్షి

వనపర్తి పట్టణంలో దశాబ్దాల కల రోడ్ల, విస్తరణ పూర్తి చేసిన ఘనత మాదని,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల చివరి రోజు సందర్భంగా నిరంజన్ రెడ్డి, స్వామి గౌడ్ లు ముఖ్య అతిథులుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ వేలాది మంది కార్యకర్తలతో నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన మహనీయుడు కె.సి.ఆర్ అని,ఆయన పోరాటం,అభివృద్ధి మన ముందు ఉందన్నారు.తెలంగాణ రాకముందు 14లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందిందని, కె.సి.ఆర్ వచ్చిన తర్వాత ఒక కోటి ఇరువై లక్షల సాగు నీళ్లు అందించారన్నారు.కరెంటు కోతలను నివారించి, మిగులు కరెంట్ తెచ్చింది కె.సి.ఆర్ అని గుర్తు చేశారు.ఉన్న కరెంట్,మంచినీళ్ళు సరఫరా చేయడానికి కాంగ్రెస్ పార్టీకి చేతనైతలేదన్నారు. పరిశ్రమలు వచ్చి 16లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఐ.టి అభివృద్ధితో 19లక్షల ఉద్యోగాలు వచ్చాయి.వలసలు నివారించి వేరే ప్రాంతము వాళ్ళు బ్రతుకుదెరువు కోసం వలస వచ్చే పరిస్థితి కె.సి.ఆర్ కల్పించారు. 200ఆసరా పింఛన్లు 2000వేల చొప్పున 40లక్షల మందికి కె.సి.ఆర్ అందించారు. మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ నిరంజన్ రెడ్డికి ముందు నిరంజన్ రెడ్డి తర్వాత అభివృద్ధి చూడండి.మీ ఆత్మబంధువు నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చండి అన్నారు. 31మంది బి.ఆర్.ఎస్ అభ్యర్థులు,ఇద్దరు సి.పి.ఎం అభ్యర్థులు, గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య, వాకిటి. శ్రీధర్,పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,గంధం. బాలపీరు, వేణుగోపాల్, గులాం ఖాదర్ ఖాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్ సయ్యద్.జమీల్, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, రెడ్డి,భీమన్న,మధుసూదన్ రెడ్డి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల హామీలకు మోసపోవద్దు

మాట్లాడుతూ గల్లీల్లో పారే మురుగు నీరు కన్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి నుండి వచ్చే మురికి మాటలు మరింత కంపు కొడుతున్నాయి. కమిషన్ల కోసం 40,000 కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ఉన్నాయి కానీ.. ఉద్యోగులకు, పేదలకు ఇవ్వడానికి రేవంత్ దగ్గర డబ్బులు లేవు.ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తం గులాబీ జెండానే ఎగురుతోంది. సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, కోహిర్, నర్సాపూర్, మెదక్.. మున్సిపాలిటీ ఏదైనా గెలిచేది కారు గుర్తే.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సుడిగాలి పర్యటనకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. వార్డుకు రూ. 8 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక పీఆర్సీ లేదు, డిఏ లేదు. ఉద్యోగులను పట్టించుకునేది లేదన్నారు. ఇంకో రెండేళ్లలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. అప్పుడు సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ ఉంటారు, మంత్రిగా నేను ఉంటా. సంగారెడ్డి అభివృద్ధికి మేము గ్యారెంటీ.

చింతా ప్రభాకర్ ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు. క్యాంప్ ఆఫీస్ లో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. జగ్గారెడ్డి లాగా అడ్రస్ లేకుండా పోయే రకం కాదు. అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధిని కొనసాగించండి అని సంగారెడ్డి ప్రజలను కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కౌన్సిలర్ అభ్యర్థులు నాయకులు పాల్గొన్నారు.

# కారు జోరుగా 8 వార్డులో ప్రచారం

నారాయణపేట ఫిబ్రవరి9 (జనం సాక్షి):

కారు జోరుగా 8వార్డులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి,మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి అమ్మపల్లి శిరీష చెన్న రెడ్డి లకు మద్దతుగా నారాయణపేట మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే పేట మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపాలిటీ ఇంచార్జిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ



నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, వార్డు అధ్యక్షుడు నాగరాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 41వ డివిజన్‌లో గులాబీ దూకుడు

**- లక్ష్మి నరేష్ ప్రచారానికి ప్రజల మద్దతు వెల్లువ**
**- కాంగ్రెస్ వైఫల్యాలపై ఘాటు విమర్శలు**
**- సమస్యల పరిష్కారమే లక్ష్యమని హామీ**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి నరేష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చివరి రోజు కాలనీలు, బస్తీలు, ప్రధాన వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమ పార్టీ విధానాలను వివరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలు వినడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు



అమలు కాలేదని, అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతూ పెండింగ్ పనులు పూర్తి చేసి కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాలతో మద్దతు తెలిపారు. లక్ష్మి నరేష్ ప్రచారానికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజా స్పందనతో 41వ డివిజన్‌లో పోటీ రసవత్తరంగా మారగా, గెలుపు గులాబీ వైపే మొగ్గు చూపుతోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ఖగోళ శాస్త్రం సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ - కేజీబీవీలకు టెలిస్కోపుల పంపిణీ - సైన్స్ ఉపాధ్యాయుల ఓరియంటేషన్**

నారాయణపేట జిల్లా బ్యూరో పిబ్రవరి 9(జనం సాక్షి):
సైన్స్ బోధన పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పరిశీలన అలవాటు పెంచేలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునే విద్యే విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచుతుందని ప్రేరణాత్మకంగా తెలిపారు.ప్రత్యేకంగా ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ) విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీఎస్) పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు ప్రాయోగకంగా సైన్స్ నేర్పే దిశగా ఒక కీలక అడుగులో భాగంగా ఐసిఐసిఐ బ్యాంకు సౌజన్యంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నారాయణపేట జిల్లాలోని 11 కేజీబీవీ పాఠశాలలకు టెలిస్కోపులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ఈ టెలిస్కోపుల ద్వారా విద్యార్థులు చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం పొందనున్నారనీ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆసక్తి, పరిశీలన నైపుణ్యాలు పెంపొందించడమే ప్రధాన



లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి కేజీబీవీ పాఠశాలలో ఆస్ట్రానమీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ఖగోళ శాస్త్రంపై ప్రాథమిక అవగాహనతో పాటు పరిశీలన ఆధారిత అభ్యాసం కల్పించనున్నారన్నారు. ప్రతి కేజీబీవీలో ఒక ఇన్‌చార్జ్ సైన్స్ ఉపాధ్యాయుడిని క్లబ్ సమన్వయకర్తగా నియమించి, క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయనున్నారు. జిల్లా స్థాయిలో ఈ మొత్తం కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం మరియు సమన్వయ బాధ్యతలను జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ నోడల్ అధికారిగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖా ధికారి శ్రీ గోవిందరాజు మాట్లాడుతూ.ఆస్ట్రానమీ క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎస్ టి ఈఎం రంగాలపై ఆసక్తి మరింతగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంతో నారాయణపేట జిల్లాలోని కేజీబీవీల్లో సైన్స్ బోధన మరింత నాణ్యంగా, అనుభవాత్మకంగా మారేందుకు బలమైన పునాది పడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్, డి ఎస్ ఓ భానుప్రకాష్, జీసీడీఓ సంగీత, ఎండీఎం కోఆర్డినేటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులపై నిశిత పరిశీలన జరపాలి

**సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్.**

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 (జనం సాక్షి):
మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. కరదీపిక



లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు ఆమె సూచించారు. శిక్షణ తరగతుల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మున్సిపల్ ప్రత్యేక అధికారులు రాజేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సైలెన్స్ పీరియడ్‌లో ప్రచారం నిషేధం

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**




మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనం సాక్షి): జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ప్రకారం నేటి సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు.సాయంత్రం 5గంటలకు అమల్లోకి వచ్చే సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.
సైలెన్స్ పీరియడ్ సమయంలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్భయ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిబంధనలను గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



టేక్మాల్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి)
టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయంపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కలెక్టర్‌గా వై.శ్రీకాంత్ డిఈఓగా అస్మా బేగం, ఎంఈఓగా ఎన్ .సిరి, ప్రధాన ఉపానోధ్యాయులుగా యం.వైష్ణవి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో సుజాత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, లతా,మహమ్మద్ పాషా, దశరథ్ ,నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# జూదరుల .. పట్టివేత

**- రూ.13 400 నగదు స్వాధీనం**

పాపన్నపేట, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :
జూదం స్థావరం పై దాడి చేసి రూ.13.400 నగదు జప్తు చేసి,ముగ్గురు జూదరులను అదుపు లోకి తీసుకున్నట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం అన్నారం అటవీ ప్రాంతంలో శంకరంపేట మండలం లోని చందం పేట గ్రామానికి చెందిన ఇరువురు తో పాటు అన్నారం గ్రామానికి చెందిన మరొకరు కలసి పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ,స్పెషల్ పోలీసులు దాడి చేశారు. వారినీ అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

